


# శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపండి

❑ ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి సోమవారం పదవీ విరమణ పొందిన ఎస్సై, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్ ను ఎస్పీ రోహిత్ రాజా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. 41 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ఎస్సై మొహమ్మద్ షఫీ, 36 సంవత్సరాలు తమ సేవలను అందించి భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఏఎస్సై సత్యనారాయణ, అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ చిన్న వెంకటేశ్వర్లు, పదవి విరమణ పొందిన ముగ్గురు అధికారులను ఎస్పీ రోహిత్ రాజు సత్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన వారికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఏవో మంజ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయి

❑ ఎంపీ రఘురాం రెడ్డి

❑ ములకలపల్లి మండలంలో ఎంపి రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే పర్యటన


**ములకలపల్లి జూన్ 30 నవభూమి:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలో పలు గ్రామపంచాయతీ లలో పర్యటించారు. ఈ సందర్భంగా రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులైన సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, బీటీ రోడ్లు అంగన్వాడీ భవనాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపలు చేశారు. ములకలపల్లి రైతువేదిక నందు క్రిస్టియన్ మైనారిటీ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లు లబ్ధిదారులకు అందించారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, గాడి తిరుపతిరెడ్డి,



ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్ రావు, నాగళ్ళ వెంకటేశ్వరరావు, బాల అప్పారావు, వల్లెపు మహేష్, కౌలూరి ప్రసాద్, గుంపుల రవితేజ, గంటా రాము, మడకం శ్రీను, కొప్పుల రాంబాబు, సెనగపాటి రవి, సురభి రాజేష్, కారం సుధీర్, పాలకుర్తి సుమిత్, మిర్యాల అవినాష్, పాలకుర్తి రవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



నవభూమి
జిల్లా అనుబంధం
01 జులై,2025 మంగళవారం పేజీలు:8
www.epaper.navabhoomi.in



# త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి

❑ అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.సంబంధిత అధికారులను సోమవారం ఆదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు:**

పాల్వంచకు చెందిన మేడిద అనిత 25 సంవత్సరాల నుండి పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీలో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని, నిరుపేదలైన తమకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వ పథకానికి మేము అర్హులం కాలేదని, తమకి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పీడీ హౌసింగ్ అధికారికి ఎండార్స్ చేశారు.

భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన ఆడాది గోపి తాను బీఎస్సీ డిగ్రీ పూర్తిచేసి ప్రస్తుతం నిరుద్యోగిగా ఉన్నానని,తన కుటుంబం ఏదో ఒక పని చేస్తేనే ఇల్లు గడుస్తున్నదని, కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని కావున తనకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండర్స్ చేశారు.

దమ్మపేట మండలం చిల్ల గుంపు గ్రామానికి చెందిన సున్నం నాగమణి తాము కొన్ని సంవత్సరాలుగా 7 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, పట్టాదారు పాస్ పుస్తకం కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకం రాలేదని కావున తన దరఖాస్తును పరిశీలించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ సెక్షన్ కి ఎండార్స్ చేశారు.

కొత్తగూడెం మున్సిపాలిటీ 9వ వార్డు మసీదు నిర్మించబడి తొమ్మిది సంవత్సరాలుమసీదుకు వెళ్ళదారిలో ఐదు కరెంటు స్తంభాలు ఉండగా వాటికి వీధి దీపాలు లేకపోవడం వల్ల ఆ పరిధిలో గల మసీదు గుడి, చర్చికి వచ్చు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి కరెంట్ స్తంభాలకు వీధి దీపాలు అమర్చి విద్యుత్ సౌకర్యం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు.

చర్ల మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన చింతల భాస్కరరావు తాము ముగ్గురం అన్నదమ్ములమని తమకు పాత చర్ల మండలం దోసిన పల్లి గ్రామంలో సర్వే నంబర్ 139 3/1 లో మా నాన్న పేరు మీద ఆరు ఎకరాలు ఉన్నదని దానిని మా పెద్దన్న ఒక్కడే పాస్ పుస్తకం చేయించుకొని సాగు చేసుకుంటున్నాడని మా తమ్ముడు కు మరియు నాకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వలేదని మొత్తం తనే సాగు చేసుకుంటున్నాడని, ఇకనైనా మా ముగ్గురు అన్నదమ్ములకు ఆ భూమిని సమానంగా పంచి పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం పరిపాలన అధికారికి ఎండార్స్ చేశారు.

పాల్వంచ మండలం వెంగళరావు కాలనీకి చెందిన అజ్మీర కీర్తన నేను కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎగ్జామ్ రాసానని అందులో నాకు మూడో విడతలో కూడా ప్రవేశం రాలేదని మా తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తారని మా నాన్న ఆర్థికపరంగా నన్ను చదివించే స్తోమత లేదని నాకు గురుకులాల్లో సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సి ఓ కు ఎండార్స్ చేశారు.

# ఇంచార్జి డి ఎం హెచ్ ఓ గా డాక్టర్ జయలక్ష్మి

**కొత్తగూడెం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ సోమవారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో కొత్తగూడెం డిప్యూటీ సివిల్ సర్జన్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మికి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఇంచార్జి డి ఎం హెచ్ ఓ నియమించారు.



# రేషన్ కార్డుల ప్రక్రియ సత్వరమే పూర్తి చేస్తాం



**తల్లాడ, నవభూమి, జూన్ 30:** తల్లాడ మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ సత్వరమే పూర్తి చేస్తున్నామని తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్ సూచించారు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తల్లాడ మీసేవ కేంద్రాల ద్వారా 1398 అప్లికేషన్స్ వచ్చాయని, వాటిలో 906 రేషన్ కార్డులను పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన 493 రేషన్ కార్డులో 300 వరకు ఆన్లైన్ చేస్తున్నామని, మరో 193 పెండింగ్లో ఉన్నాయన్నారు. జూన్ రెండో తేదీ నుండి 20వ తేదీ వరకు భూభారతి సభలు ఉండటం వల్ల కొంత ఆలస్యం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆర్ఐ, సర్వేయర్, ఇతర అధికారులు టిప్టేషన్లో ఉండటం వల్ల కొంచెం జాప్యం జరుగుతుందన్నారు. మిగిలినవి కూడా సకాలంలో పూర్తి చేసి అప్లికేషన్ చేసుకున్న వారికి త్వరగా ఇస్తామని చెప్పారు. కార్డులు రానివారు ఆందోళన చెందవద్దని అన్నారు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తనను నేరుగా కలవచ్చని ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ తెలిపారు.

# సిపిఐ పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరి రామకృష్ణ




**సత్తుపల్లి, నవభూమి, జూన్ 30 :** కమ్యూనిస్టు పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన సమావేశంలో 9 మంది కార్యవర్గ సభ్యులుగా, 17 మంది కౌన్సిల్ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరు రామకృష్ణ సహాయ సహాయ కార్యదర్శులుగా గడ్డం నరసింహారావు, పాలకుర్తి వీరయ్య, కార్యవర్గ సభ్యులుగా కోలేటి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాడు సత్యనారాయణ, బి అజయ్, ఎస్ కే రహమతుల్లా, బి సుధాకర్, రాజశేఖర్ లు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.మహాసభలో పలు తీర్మానాలు ఆమోదించడం జరిగింది. సత్తుపల్లి పట్నంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇవ్వాలని, సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ తో నష్టపోయిన వాళ్లకు పది లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సింగరేణి కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని, వంద పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచి అంటురోగాల నుండి ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించి వైద్య సిబ్బందిని పోస్టులు భర్తీ చేయాలని,పట్టణంలో కోతులు బారి నుండి ప్రజలను కాపాడటానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తీర్మానాలను ఆమోదించడం జరిగిందని దండు ఆదినారాయణ తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి టి యోబు పాల్గొన్నారు..

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

## 13 మంది వ్యక్తులు అరెస్ట్

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఊట్పల్లిలో ఒక ప్రైవేట్ వెంచర్ లో 13 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ ఉండడంతో పోలీసులు సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నారు వారి దగ్గర నుంచి 65890



రూపాయలతో పాటు 12 బైకులు సెల్ ఫోన్లు సీజ్ చేశారు పూర్తి వివరాలు విచారణలో తెలుస్తుం దని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసుకున్నారు

# జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ■ సిఐటియు



**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 30:** దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు, అసోసియేషన్స్, ఫెడరేషన్లు, వివిధ యూనియన్లు ఇచ్చినటువంటి జులై 9 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు స్కీమ్ వర్కర్లకు పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలో జూలై 9 దేశ సమ్మె జయప్రదం చేయాలని మండలంలో సోమవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగనవాడి సెక్టార్స్ జనరల్ బాడీ సమావేశాలు పల్లెగూడెం, పొన్నెకల్లు, రాజీవ్ గృహ కల్ప లో నిర్వహించారు. ఈ సభలలో మోహన్ రావు మాట్లాడుతూ స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద మా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రిటైర్ అయిన తర్వాత పెన్షన్ జీవితంలో సగం ఇవ్వాలని, మినీ నుంచి మెయిన్ సెంటర్లుగా మార్చిన సెంటర్లలో హెల్పర్లను నియమించాలని, టిఏడిఏలు, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు రత్నకుమారి, పుష్ప, రేవతి, రాధా, లలిత, రజిత, నాగమణి, సకిన, సునీత, యాదమ్మ, నిర్మల, కవిత, జైనాభి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

## ■ పత్తి పంటను పీకి ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ■ ముత్యాలవిశ్వనాథం





**పాల్వంచ టౌన్ జూన్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో గత వారం రోజుల నుండి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, వాచర్ లు, గార్డులు కలిసి పేదల పోడు భూములలో పత్తి మొక్కలను పీకి, ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ పాల్వంచ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం( ఏ ఐ కె ఎస్) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ ఎంతో కాలం నుండి పోడు కొట్టి, సాగు చేస్తూ జీవనం గడుపుతున్న పేద రైతులపై ఫారెస్ట్ అధికారులు పేదల నోటికాడి బువ్వను గుంజుకునే విధంగా వ్యవహరిస్తూపంటలను ధ్వంసం చేసి, దౌర్జన్యానికి, బెదిరింపులకు పాల్పడడం తగదని, బంద్రుగొండ గ్రామంలో ఇట్టి రత్నం రెండెకరాలు, కంటే నాగేంద్రబాబు మూడెకరాలు, నెల్లెల విశ్వనాథం రెండెకరాలు, మోదంపరపు సంపూర్ణ ఎకరం మొత్తం 8 ఎకరాల పంట మొక్కలు పీకి వేసి, పైగా కేసులు పెడతామని బెదిరించడం సరైంది కాదని, తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలు ఆపాలని, లేనియెడల పోడు సాగుదారులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పాల్వంచ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, పార్టీ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీసంశెట్టి పద్మజ మండల నాయకులు ఇట్టి వెంకట్రావు,నిమ్మల రాంబాబు, చెన్నయ్య, ఆదినారాయణ, బొమ్మెన సత్యనారాయణ పోడు సాగుదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు హాజరై ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పాయం

## ■ మండల పార్టీ అధ్యక్షులు బిక్షమయ్య హాజరు





**అశ్వాపురం జూన్ 30 నవభూమి:** అశ్వాపురం మండలఅభివృద్దే ధ్యేయంగా సోమవారం మండల పరిధిలోని అశ్వాపురం, తురుములగూడెం, గొల్లగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 35బిలక్షల అంచనావ్యయంతో కూడిన పలుసీసీ రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మండల సంబంధిత శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షమయ్య, మాజీ సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూధన్ రెడ్డి, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సిఅనుబంధ సంఘాల ప్రతినిధులు ఎస్సీ, బీసీ ఎస్టీ, మైనారిటీ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తుల మృతి




**ఏనుకూరు, నవభూమి, జూన్ 30:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామ సమీపంలో సోమవారం జరిగింది ఎస్సై రఫీ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామ సమీపంలో గల పల్లె ప్రకృతి వనం వద్ద ద్విచక్ర వాహనం, అశోక్ లేలాండ్ రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బత్తుల రాజేష్(30), ఇమ్మడి రఘుపతికి(50) తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు వెంటనే 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతుడు రాజేష్ ఖమ్మంలో నివాసం ఉంటూ ప్రతిరోజు ఉద్యోగరీత్యా కొత్తగూడెంకు బస్సులో ప్రయాణించేవాడు. కానీ సోమవారం ఉదయం తన ద్విచక్ర వాహనంతో ఖమ్మం నుండి బయలుదేరి కొత్తగూడెం వెళుతుండగా మార్గమధ్యలో పల్లిపాడు వద్దకు రాగానే కొత్తగూడెంలో హెూంగార్డుగా ఉద్యోగం చేస్తున్న రఘుపతి రాజేష్ ను లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనంపై ఇరువురు కలిసి కొత్తగూడెం వెళ్తున్నారు. ఈ క్రమంలో హిమామ్ నగర్ గ్రామ సమీపంలోకి రాగానే వారి వాహనాన్ని చండుగొండ మండలం నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం వీరి ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహాలు



**కొత్తగూడెం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మండలంలో గల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థుల నమోదు తదితర ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలులో ప్రత్యేక చొరవను చూపుతున్న ప్రభుత్వ పాఠశాలలను, విద్యార్థులను ప్రోత్సహించేలా నేడు ఆయా పాఠశాలలకు చిన్నారుల లైబ్రరీ పుస్తకాలు, రాత పుస్తకాలు, నూతన వస్త్రాలను కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ నేడు బహుకరించారు. పాఠశాలల్లో విద్యార్థులే కీలకం కావున ప్రభుత్వం సూచించే ప్రతి విద్యా కార్యక్రమాన్ని విధిగా అమలు చేయాలన్నారు. నేటి బాలురే రేపటి పౌరులు కావున చక్కని విద్యా విలువలతో విద్యనందిస్తూ ఉత్తమ పౌరులను సమాజానికి అందించేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విఐపి కావున ప్రత్యేక శ్రద్ధ వారిపై చూపాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం లు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు

# ఢిల్లీలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మతో ప్రధాని నరేంద్ర మోడీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** తెలంగాణ గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఈ రోజు న్యూ ఢిల్లీలో భారతదేశ భారతీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీని పిలిచారు. సమావేశంలో వారు తెలంగాణకు సంబంధించిన వివిధ అభివృద్ధి సమస్యలపై చర్చించారు

# రమణమూర్తి సేవలు మరువలేనివి

## ■ ప్రిన్సిపాల్ రవికుమార్




**ఖమ్మం, నవభూమి జూన్ 30 :** విధి నిర్వహణలో అంకితభావం, పట్టుదల, నైపుణ్యంతో సేవలందించి అధికారుల మన్ననలు పొందిన పసుమర్తి వెంకటరమణమూర్తి సేవలు మరువలేనివని పిజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన రమణమూర్తి కి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, తోటి సిబ్బంది సమన్వయంతో అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేసి కళాశాల అభివృద్ధిలో తన వంతు గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. విధుల పట్ల ఆయన చూపిన చొరవ అందరికీ ఆదర్శం అన్నారు. అనంతరం పలువురు రాధ్యాపకులు, సిబ్బంది మాట్లాడుతూ రమణమూర్తి తో తమకున్న అనుబంధాలను వ్యక్తీకరించారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులకు ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రమణమూర్తి దంపతులను శాలువాలు, పూలమాలతో సత్కరించి జ్ఞప్తికలు అందజేసి అభినందించారు. సూపరింటిండెంట్ బానోతు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ గోపి, డాక్టర్ శ్యాంబాబు, డాక్టర్ కోటి, డాక్టర్ వీరాంజనేయులు, లక్ష్మీ హరిత, రమ, డాక్టర్ రవిబాబు, గ్రంధా పాలకుడు వెంకట నరసయ్య, అధ్యాపకేతర సిబ్బంది అమర్నాథ్, వెంకట్, నరేష్, వేణు, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మచ్చలేని గురువుగా పేరుగాంచిన జవ్వాధి నరేంద్ర బాబు

## ■ ఉపాధ్యాయుడు నరేంద్ర బాబుకి ఉద్యోగ విరమణ,సన్మాన సభ




**చర్ల జూన్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లింగాపురం గ్రామంలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలో సన్మాన సభ గ్రామస్తులందరిచే నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పాండు రాజు అధ్యక్షతన మొదలైన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పరిటాల రమణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బీసమ్మ, గ్రామ పెద్దలు బండారి రామకృష్ణ, ఎర్రింకి రామారావు, మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయ పాలన మొదలైన సద్గుణాలకు నిలువెత్తు నిదర్శనం నరేంద్ర బాబేనని, ఎంతోమందికి మార్గదర్శకంగా ఉంటూ స్ఫూర్తి ప్రధాత అయ్యారని, పలువురి దాతల సహకారంతో పాఠశాల మౌలిక వసతుల కల్పనకు ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. తదుపరి శ్రేయోభిలాషులందరిచే పూలమాలలు శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు. ఇదే వేదికపై బండారు రామకృష్ణ తదితరులు స్పోన్సర్ చేసిన స్కూల్ బ్యాగ్ లను విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే కీర్తిశేషులు పరుచూరి వెంకయ్య జ్ఞాపకార్థం వారి చిన్న కుమార్తె అయిన సరళ మరియు వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో పాఠశాల మద్యాహ్న భోజనాలకు ఉపయోగపడే విధంగా గ్యాస్ సిలిండర్ మరియు స్టవ్ లను వంటల సిబ్బందికి అందజేయడం జరిగింది

# ప్రజావాణిలో దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం

## ■ తాసిల్దార్ ప్రజావాణికి హాజరుకాని అధికారులపై చర్యలేవి?




**ఎర్రుపాలెం, నవభూమి, జూన్ 30:** ప్రజలు ప్రజావాణిలో ఇచ్చేదరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తాసిల్దార్ మన్నె ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు.ప్రజలు తమకుసమస్యలపె దరఖాస్తులు అందించి తమ సమస్యలను పరిష్కరించు కోవాల న్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతిసోమవారంజరిగే ఈ ప్రజా వాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని తమ సమస్యలు పరిష్కరించు కోవాలని అన్నారు.పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారు.ప్రజావాణికి సంబంధిత శాఖల అధికారులు చాలామంది గైర్ హాజరవుతున్నారు.అన్నిశాఖల అధికారు లు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే విధం గా ఉన్నతాధికారులుచర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజావాణి కార్య క్రమానికిరానిఅధికారులపైచర్యలు చేపట్టాలని దరఖాస్తుదారులు కోరుతు న్నారు.విద్యుత్,ఎక్సైజ్,ఆర్ అండ్ బి తదితర శాఖల పనితీరుపై పలువురు ఫిర్యాదులు చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ కృష్ణ శ్రీ, ఏవో సాయి శివ,హెల్త్ డిపార్ట్మెంట్ అశోక్,తదితర 5,6 శాఖల అధికారులు మాత్రమే పాల్గొన్నారు

## ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భూక్యా శంకర్ ఉద్యోగ విరమణ మహోత్సవం





**అశ్వాపురం జూన్ 30 నవభూమి:** అశ్వాపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భూక్యా శంకర్ పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని ఎస్కెటి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణను మించిన దేశసేవ లేదని తపించి సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహించి సహ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని వక్తలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో మణుగూరు ఎఫ్ డి ఓ మహమ్మద్ సయ్యద్ ముక్సుద్, డివిజన్ అధ్యక్షుడు ఇస్లావత్ గోవింద్, అశ్వాపురం, మణుగూరు,, ములకలపల్లి, బయ్యారం, టేకులపల్లి, కొత్తగూడెం ఎఫ్ఆర్ఓలు సిద్దబోయిన రమేష్, ఉపేందర్, రవి కిరణ్, తేజస్విని, హుస్సేన్, శ్రీనివాస్, డిఆర్ఓలు ధనలక్ష్మి, సుజాత, ఎఫ్ ఎస్ ఓ లు నాగరాజు, బీట్ ఆఫీసర్లు లక్ష్మణ్, రాంబాబు, సురేష్, బాబురావు, రమేష్, ఉపేందర్, సునీల్, చందు ఫారెస్ట్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## గార్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దీక్షలు



**గార్ల, నవభూమి, జూన్ 30:** తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయడంలో అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మలిదశ ఉద్యమకారులు గార్లలో రిలే దీక్షలు చేపట్టారు. గార్ల నెహ్రూ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఫోరం రాష్ట్ర నాయకుడు జడ సత్యనారాయణ, ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమ్రరాజు జగదీష్ లు మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇరువై ఐదు వేల పెన్షన్ తో పాటు హామీలన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు జానిమియా, మల్లి బాబు, మల్లేష్, భద్రయ్య, జహంగీర్, యాకుబ్ పాష, శ్రీను, సర్వర్, తదితరులు పాల్గొనగా సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి, సిపిఐ, టిడిపి నాయకులు కృష్ణ గౌడ్, లక్ష్మణ్ నాయక్, విమల్ కుమార్ జైన్, జంపాల వెంకన్న, కత్తి సత్యం, తదితరులు సంఘీభావం తెలిపారు

# కమ్యూనిజం అజేయమైనది

- పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు కట్టుబడాలి
- మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి
- సిపిఐ పేదల పక్షాన పోరాడుతుంది
- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





**టేకులపల్లి జూన్ 30 నవభూమి ప్రతినిధి:** కమ్యూనిజాన్ని అంతం చేయడం ఎవరివల్ల సాధ్యం కాదని, సమాజంలో ఆకలి, పేదరికం ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందని, కమ్యూనిజం అజేయమైనదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం టేకులపల్లిలోని సిపిఐ మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ ఇంటి వద్ద ఆ పార్టీ టేకులపల్లి మండల 13వ మహాసభ జరిగింది. ఈ సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీనవర్గాలు, రైతు సమస్యలు కూలీలు, కార్మికుల హక్కుల కోసం సిపిఐ నిరంతరం పోరాడుతూ ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజలకు ఎన్నో హామీలు, మాయమాటలు చెప్పి అధికారంలోకి వస్తున్నాయని, ఆ తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ఎందుకు సిద్ధంగా లేదని ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ టెర్రరిస్టుల విషయంలో కేంద్రం ఎందుకు వెనక్కు తగ్గి కాల్పులు విరమించిందని ఆయన ప్రశ్నించారు. వ్యక్తులను చంపినంత మాత్రాన కమ్యూనిజం నశించిపోదని అన్నారు. మావోయిస్టులను చంపడంపై చూపించే శ్రద్ధ దేశంలో పేదరిక నిర్మూలన చేయడంలో చూపాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్య భారత్ లోని అపారమైన ఖనిజ సంపదను అదాని, అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రం మావోయిస్టులను అమానుషంగా బలి తీసుకుంటుందని ఆయన ధ్వజమెత్తారు. సీతారామ ప్రాజెక్టును పూర్తిచేసి ఇల్లందు నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ కాకుండా భూగర్భగనులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. భూభారతి ద్వారా ఏజెన్సీలోని గిరిజనులందరికీ పట్టాలు ఇవ్వాలని, అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజనేతరులకు కూడా పట్టాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పదవి హోదాతో సంబంధం లేకుండా ప్రతి సిపిఐ నాయకులు ప్రజలతో నిత్యం మమేకమై ఉంటూ వారితో కలిసి ఉండాలని సాబీర్ పాషా పేర్కొన్నారు. వేదికపై ఇల్లందు నియోజకవర్గ సిపిఐ నాయకులు సారయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జమలయ్య, కొత్తగూడెం సిపిఐ నాయకులు నేరెళ్ల రమేష్, టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ ఉన్నారు. ఈ మహాసభలో పార్టీ మండల నాయకులు అయిత శ్రీరాములు, నాగార్జున చారి, ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, బానోత్ వీరన్న, కిర్లపూడి సుందర్ పాల్, దేగల రమేష్, జోగా కృష్ణవేణి, గుగులోత్ సోని, రాయల ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

- జీఓ 49 రద్దు చేయాలని జీవో కాపీలను తగలబెట్టిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం
- పాల్గొన్న మాజీ ఎంపీ మిడియం బాబురావు






**భద్రాచలం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 49ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని భద్రాచలం చర్ల రోడ్డు పాల కేంద్రం వద్ద జీవో కాపీలను తగలబెట్టడం జరిగింది అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 30న తాడోబా అందేరి రిజర్వ్ ఫారెస్ట్ కవ్వాల్ రిజర్వ్ ఫారెస్టో కలుపుతూ కుంరం భీం జిల్లాలోని కాగజ్నగర్- ఆసిఫాబాద్ పరిధిలో 334 గ్రామాలను పేర్కొంటూ తీసుకొచ్చిన జి.ఓ.నెం.49 కుంరం భీం కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ను రద్దు చేయాలని గిరిజన సంఘం (టి ఏ జి యస్)రాష్ట్ర అధ్యక్షుడు మిడియం బాబురావు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతం భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉంది. ఆసిఫాబాద్ జిల్లాలో గ్రామ సభ, పెసా లాంటి గిరిజన చట్టాలను అమలు పర్చకుండా ఈ గ్రామాల్లో ఎలాంటి సభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయలు తీసుకోకుండా జీఓ తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. పులుల సంరక్షణ, అడవుల సంరక్షణ పేరుతో అడవిని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఆదివాసీలను అడవులకు దూరం చేస్తే ఊరుకునేది లేదన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఇప్పటికే ఈ రిజర్వ్ ఫారెస్ట్ చేపడుతున్న సందర్భంగా ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, త్రీ ఫేజ్ కరెంట్, ఇతర సదుపాయాలు అన్ని ఫారెస్ట్ అధికారులు ఆపేసారని, ఈ జిఓ నెం. 49 ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ఉన్నందున ఈ జి.ఓ. 49ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, టి ఏ వి ఎస్ భద్రాచలం పట్టణ కార్యదర్శి సున్నం ప్రవీణ్, అపకా రంగయ్య, కుంజా విజయ, సోయం గంగరాజు, గణేష్, తుర్రం సుబ్బారావు, సీతమ్మ, వీరమ్మ, వీరభద్రం, నవీన్, వెంకట్, పాయం చందారావు, కొరస మారయ్య పాల్గొన్నారు

## ఘనంగా ఉచిత దంత వైద్య శిబిరం




**కొణిజర్ల జూన్ 30 నవభూమి ప్రతినిధి:** రాంకీ ఫౌండేషన్, ఎస్ బి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తనికెళ్ల గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. రాంకీ ఫౌండేషన్, ఎస్ బి ఐ ఫౌండేషన్ లు సంయుక్తం గా నిర్వహిస్తున్న ఎస్ బి ఐ సంజీవని క్లినిక్ ఆన్ వీల్స్ ప్రాజెక్టులో భాగంగా తనికెళ్ల గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 130 మంది ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నరేష్, డాక్టర్ విజయభూషన్, డాక్టర్ మహేష్, నాగ జ్యోతి, ప్రియాంక, అర్పిత, వీరభద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకుల కుట్ర




**గార్ల, నవభూమి, జూన్ 30:** వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుటల యత్నాలు చేస్తున్నాయని, ఇందుకు విరుద్ధంగా రైతులు, రైతు కూలీలు ఉద్యమించాలని అఖిల రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చారు. గార్ల న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో రైతు కూలీ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మనోహర్ అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుచుతామని బీరాలు పలికిన పాలకులు విస్మరించడంతో నేడు గిరిజన ప్రాంతాలు అధ్వానంగా మారాయన్నారు. రాజ్యాంగంలో అన్న సెక్యూలర్ జాన్ని, సమానత్వాన్ని రద్దు పరచాలని చెప్పి ఆర్ఎస్ఎస్ పరివారం ప్రయత్నిస్తుందని, రాజ్యాంగాన్ని రద్దుచేసి మన వాదాన్ని తీసుకురావడం కోసం బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందని వారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ఎరువులు పురుగు మందుల్లో కల్తీ చేసే వ్యాపారస్తులపై పిడి చట్టం పెట్టాలని, సబ్సిడీపై రైతులకు కావలసిన కావలసిన అన్ని రకాల వ్యవసాయ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సక్రు, మల్లేష్, వెంకన్న, మాన్య, శ్రీరాములు, శీను, జయరాం, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు

## సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటనపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు దిగ్భ్రాంతి

**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి–** పఠాన్ చెరు మండలం పాశమైలారం లో సిగాచి కెమికల్ కంపెనీ లో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటన పై మెదక్ ఎంపీ రఘునందన్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాలికి శస్త్ర చికిత్స జరిగి ఆసుపత్రిలో ఉన్న కారణంగా సంఘటనా స్థలానికి వెళ్లలేకపోయారు.ఆసుపత్రి నుంచి స్థానిక అధికారులతో ఫోన్ లో మాట్లాడి సహాయక చర్యలకు ఆదేశించారు.ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికోసం ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కాలి నొప్పి నుంచి కోలుకోగానే బాధిత కుటుంబాలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శిస్తానని వెల్లడించారు

## న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే

# బిస్కెట్స్ స్టాల్స్ ఎమ్మెల్యే తెల్లం సందర్శన

**భద్రాచలం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా స్వశక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పిస్తున్న మహిళలకు ప్రతి ఒక్కరూ చేయూతని అందించాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయం లోని గిరిజన దర్బార్ కు గిరిజనుల సమస్యలపై ప్రాజెక్టు అధికారితో చర్చించిన అనంతరం ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమల ద్వారా న్యూట్రిషన్ పదార్థాలు అమ్మకాలు జరిపే స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన ఆరు రకాల సబ్బులు షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డు, ఇతర రకాల పచ్చళ్ళు ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. వారు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. వారు తయారు చేసే సబ్బులు షాంపూలు వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన వనమూలికలు కలిపి శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని పదార్థాలు సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఔషధ గుణాలు కలిగిన వస్తువులు ఇంటిల్లిపాది వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. భద్రాద్రి శ్రీరామ జాయింట్ లియబిలిటీ మహిళా గ్రూపు సభ్యులు మరియు శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ మహిళాగ్రూప్ సభ్యులు రాగి, సజ్జలు, కొర్రలు



మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, మునగ, కరివేపాకు కారంపొడి, మామిడికాయ, గోంగూర పచ్చళ్ళు అమ్మకాలు జరుపు కుంటున్నారని, గిరిజన దర్బార్కు వచ్చే గిరిజనులు కొనుగోలు చేసి వారికి చేయూత అందించాలని అన్నారు. అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్డు ఆయన కొనుగోలు చేసి ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే నిరుపేదలైన గిరిజనులకు సరసమైన ధరలకు మీరు తయారు చేసిన వస్తువులు అందించాలని గ్రూప్ మహిళలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు విజయలక్ష్మి, సమ్మక్క, సున్నం ఈశ్వరి, సున్నం స్వాతి, బేబీ రాణి, జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందే విధంగా

# యూనిట్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

■ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** వర్షాలు పడుతున్న గిరిజన దర్బార్లో వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో వస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాల సమస్యలు పరిష్కరించడంతో పాటు అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ సదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో గురుకులం పాఠశాల మరియు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో సీట్లు ఇప్పించుట కొరకు, పోడు భూముల పట్టాల కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్తి శిక్షణలు ఇప్పించుట కొరకు, తమ పంట పొలాలలో బోర్లు వేయించుకోవడానికి అనుమతి కొరకు, సోలార్ గిరి విద్యుత్ కలెక్షన్లు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్ ఓ ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీ ఓ పవర్ వేణు, డిటిఆర్ఓఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏసియంఓ రమేష్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది స్వాతి, భార్గవి, జోగారావు, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుడి మృతికి ఆర్థిక సహాయం

**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి–** బొల్లారం మున్సిపల్ చర్చి బస్తికి చెందిన యాదగిరి కుటుంబం పొట్టకూటి కోసం మహారాష్ట్ర నుంచి వచ్చి జీవిస్తున్నారు. యాదగిరి గత 10 సంవత్సరాలుగా ఆటో నడుపుతున్నాడు. యాదగిరి భార్య సత్యభామ ఆమె ఓ ప్రైవేటు స్కూల్లో ఆయాగా పనిచేస్తుంది. యాదగిరి నిన్న అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. భార్యాభర్తలు ఇద్దరు పని చేస్తే గాని పూట గడవని పరిస్థితి వారిది. కాలనీవాసులు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి ఆటో కార్మికుడు చనిపోయాడు సార్ కాబట్టి సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెళ్లి అతని మృత దేహాన్ని చూసి ఆ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ముగ్గురు పిల్లలు చూసి చలించి ఆ కుటుంబానికి అంత్యక్రియల కోసం, అలాగే మీ పిల్లలు చదువుకున్నప్పుడు ఏదైనా సాయం చేస్తా అని చెప్పడం జరిగింది. తనవంతుగా పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది.

## కారేపల్లిలో కమలాదేవి ఆసుపత్రి ప్రారంభం



**కారేపల్లి, నవభూమి , జూన్ 30:** కారేపల్లిలో సోమవారం నూతనంగా శ్రీ కమలాదేవి ఆసుపత్రి ప్రారంభించారు. డాక్టర్ రూపేష్‌కుమార్, ఎండీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆసుపత్రిని సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు చేతులమీదిగా ప్రారంబించగా, కన్సల్‌టెంట్ రూమ్‌ను విద్యాన్‌విద్యాసంస్ధల అధినేత తాతా శ్రీనివాసరావు ప్రారంబించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కారేపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, విద్యా, వైద్యం విస్తరిస్తుందన్నారు. వైద్యపరంగా స్పెషలిస్టు సేవలు అందుబాటులోకి రావటం శుభపరిణామన్నారు. శ్రీ కమలాదేవి ఆసుపత్రిలో వైద్య సేవలను మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సూర్యదేవర వెంకటేశ్వర్లు, బీ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## వేధింపులు భరించలేక మహిళ బలవన్మరణం

### మృతురాలు రైల్వే ఎస్సై రాణా ప్రతాప్ సతీమణి



**జూలురుపాడు, జూన్ 30 (నవభూమి ప్రతినిధి)-** మండల కేంద్రంలోని వెంగన్నపాలెం గ్రామంలో నివాసముంటున్న వివాహితస్త్రీ రాజేశ్వరి (34) అత్తింటి వారి వేధింపులు భరించలేక ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని రామవరం సుభాష్ చంద్ర బోస్ నగర్ కాలనీకి చెందిన రాజేశ్వరిని ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రాములు తండా కు చెందిన బానోతు రాణ ప్రతాప్ పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్నారు. ఆయనకు ఇచ్చి సంప్రదాయ పద్ధతిలో వివాహం జరిపించారు. వివాహా సమయంలో కట్న కానుకలు లాంచనాలు ఇచ్చారు. ఎస్సై దంపతులకు ఇద్దరు పిల్లలు సంతానం. పెళ్లయిన తర్వాత వీరి సంసార జీవితం సజావుగానే సాగిందని,

ఆ తర్వాత రాజేశ్వరిని తన భర్త బానోతు రాణా ప్రతాప్,అత్త పుష్పారాణి,మామ చంద్రం,బావ మహేష్ లు కలిసి మానసికంగా,శారీరకంగా వేధిస్తూ, తాము చెప్పిన విధంగా నడుచుకోవాలని, అనుమానంతో అక్రమ సంబంధాలు అంటగట్టి, తాము చెప్పిన ఇంట్లోనే ఉంటూ సంసారం చేసుకోవాలని లేనిచో ఆత్మహత్య చేసుకోవాలని ప్రేరేపించడం వలన ఒత్తిడి తట్టుకోలేక అవమానభారంతో జూన్ 25 వ తేదీన వెంగన్నపాలెంలో గల కిరాయి ఇంట్లో సుమారు రాత్రి 11:30 గంటల సమయంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగింది. తాను మందు తాగానని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా,కుటుంబ సభ్యులు హుటాహుటిన రాజేశ్వరిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించినారని అచటి నుండి డాక్టర్ల సలహా మేరకు ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కొరకు తీసుకెళ్లారని,ఆరోగ్య పరిస్థితి విషమించడంతో హైదరాబాదు నందు గల యశోద హాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స చేయిస్తుండగా ఆదివారం రాత్రి 11:25 గంటల సమయంలో మరణించినట్లుగా డాక్టర్లు ధృవీకరించినారు. తన కుమార్తెను భర్త, అత్త మామ,బావ మానసికంగా శారీరకంగా వేధించి, ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించి తన కూతురు మరణానికి కారకులైన పై నలుగురిపై చర్యలు తీసుకోవాలని మృతురాలి తండ్రి కేళోతు సోమ్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఎస్సై రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## విద్యాశాఖకే వన్నె తెచ్చిన చలపతిరాజు

- ఉద్యోగ విరమణ సన్మాన సభలో డీఈవో వెంకటేశ్వర చారి
- ఘనంగా జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు ఉద్యోగ విరమణ
- అలరించిన అంతర్జాతీయ మిమిక్రీ కళాకారులు రమేష్ మిమిక్రీ









**కొత్తగూడెం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** తమ విధులను అంకిత భావంతో పనిచేస్తే ఉండే సంతృప్తే వేరని, విద్యాశాఖలో గత 36 సంవత్సరాలుగా ఎంతో అంకితభావంతో పనిచేసిన సరస్వతి చలపతి రాజు, తన ఇంటి పేరును సార్ధకం చేసుకునే విధంగా పనిచేసి విద్యాశాఖ కే వన్నె తెచ్చారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి ఎం వెంకటేశ్వర చారి అన్నారు. జిల్లా సైన్స్ అధికారిగా సరస్వతి చలపతి రాజు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మిదేవిపల్లి ఎంఈఓ పి.కృష్ణయ్య దొర అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎం వెంకటేశ్వర చారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలో ఇన్స్పైర్ అవార్డులు రావడంలో చలపతిరాజు కృషి ఎనలేనిదని కొనియాడారు. తన ఉద్యోగ సర్వీసులో జిల్లాకు వచ్చిన ప్రతి కలెక్టర్ ద్వారా అవార్డులు రివార్డులు అందుకున్నారంటేనే చలపతిరాజు యొక్క విధుల్లో తన అంకిత భావం కనిపిస్తుందని కొనియాడారు. జిల్లాలోని విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఒక అవగాహన కలిగిందంటే దాని వెనుక చలపతిరాజు కృషి, పట్టుదల ఉందని, జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సైన్స్ ఎగ్జిబిషన్ లను జిల్లాలో విజయవంతం చేశారని ఈ సందర్భంగా డీఈవో గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఈవో వెంకటేశ్వర చారి, చలపతిరాజు - శ్రీదేవి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రటరీ జి. శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, విద్యాశాఖ జిల్లా కో ఆర్డినేటర్స్ నాగరాజశేఖర్, సతీష్ కుమార్, సైదులు, చుంచుపల్లి ఎంఈఓ బాలాజీ, హైదరాబాద్ త్రివేణి విద్యా సంస్థల అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరి, మణుగూరు ఎక్సలెంట్ విద్యా సంస్థల అధినేత యూసఫ్, సీనియర్ జర్నలిస్టులు తుమ్మలపల్లి ప్రసాద్, ఎంఏ వాహబ్ తదితరులు పాల్గొని చలపతిరాజు ను ఘనంగా సన్మానించారు.

**అలరించిన రమేష్ మిమిక్రీ ప్రదర్శన:**

చలపతి రాజు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు జల్లారపు రమేష్ మిమిక్రీ ప్రదర్శన ఆద్యంతం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. సందర్భానుసారంగా రాజకీయ నాయకులు, సినీ నటుల ధ్వని అనుకరణ, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే ఈ సన్మాన కార్యక్రమం మొత్తం సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ రమేష్ మిమిక్రీ అని చెప్పవచ్చు.

## ఐసీడీఎస్ విచ్చిన్నానికి పాలకుల కుట్ర

**కారేపల్లి,నవభూమి, జూన్30:** బహుళార్ధక ప్రయోజనాలు కల్పిస్తున్న ఐసీడీఎస్ ను విచ్చిన్నానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సింగరేణి మండల నాయకురాలు ఎస్.కే. మహబూబి సంస్మరణ సభ సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసభలో కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐసీడీఎస్ లో శ్రమ దోపిడి జరుగుతుందని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కరువైందన్నారు. అంగన్వాడీల హక్కులకై అంగన్వాడీలను ఐక్యపరచడంలో మహబూబీ కీలకపాత్ర పోషించిందన్నారు. క్రమశిక్షణతో అమలు చేయడంలోనూ సంఘాన్ని చీల్చి అంగన్వాడీల పోరాటాన్ని దెబ్బ కొట్టాలని కుట్రలను తిప్పి కొట్టటంలో మహబూబీ ప్రాత మరవలేనిదన్నారు. అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి అంగన్ వాడీ కార్యకర్తలకు తలలో నాలుకల వ్యవహరించిన ఎస్.కె మహబూబి జీవితం ధన్యమని కొనియాడారు. కేంద్రంలో అధికారం వెలక బెడుతున్న మోడీ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ బిల్లులుగా అమలు చూస్తున్నదని వీటికి వ్యతిరేకంగా జులై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కనీస వేతనం సంక్షేమ బోర్డు వారి హక్కుల రక్షణకై పోరాడాలని, మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకుండా సమర్ధించే దోరణిలో ఉందన్నారు. వ్యతిరేకంగా కార్మికులను కూడగట్టి ముందుకు సాగాలని ఉదృతమైన పోరాటాలు నిర్వహించడమే మహబూబికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిఐటియు జిల్లా




అధ్యక్షులు తుమ్మ విష్ణు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి రమ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగమణి, దుగ్గి పాపారాణి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గీ కృష్ణ, అధ్యక్షులు వజ్జ రామారావు, సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్ఏ. నభి, కామేపల్లి మండల సిఐటియు నాయకుడు బాధావత్ శీను, రిటైర్డ్ సిడిపిఓ విజయలక్ష్మి, ఐద్వా సింగరేణి మండల కార్యదర్శి కె ఉమావతి, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు గండమల్ల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ, భూక్య లక్ష్మణ్, మెహబూబి భర్త ఎండి ఇస్మాయిల్, కుమారుడు దిశాదు పాషా, కుమార్తె అనిసా, రాణి, పద్మ ,జ్ఞానమ్మ, స్వరూప, భారతి, కృష్ణవేణి పాల్గొన్నారు

# టిపిసిసి నాగ సీతారాములను సన్మానించిన యాదవ హక్కుల పోరాట సమితి





**కొత్తగూడెం జూన్ 30 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర కాంగ్రెస్,యాదవ్ సంఘం నాయకులు నాగ సీతారాములుకి టిపిసిసి జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బసనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాగ సీతారాములు కి తిరుపతి లడ్డు ప్రసాదాన్ని అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి కంచం నాగయ్య, బురుగుల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలరు ఎల్లావుల శ్రీనివాసు యాదవ, సంఘం నాయకులు వనస్వామి కొండ, ఆర్కే స్టూడియో సాహిత్ అజయ్, తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను తక్షణ విడుదల చేయాలి

## పిడిఎస్‌యూ నాయకులు,విద్యార్థి తల్లిదండ్రులు కలెక్టరేట్ ముట్టడి

- వంగూరు వెంకటేష్ పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 30–** బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ , బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ గురు స్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ 200 కోట్ల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రగతి ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ మరియు బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల తల్లి తండ్రులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేయడం. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి.వెంకటేష్ , గురుస్వాములు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 237 ప్రైవేట్ పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ఎస్సీ ఎస్టీ 25 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో 18 వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7వేల మంది ఎస్టీ క్యాటగిరీ విద్యార్థులున్నారని అన్నారు. గత 30 సంవత్సరాల క్రితం పథకాన్ని ప్రారంభించగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చే కుట్రలు పాల్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా అణచివేతకు గురైన వర్గాలు, జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, వ్యవసాయ కూలీల పిల్లలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే సదుద్దేశంతో బెస్ట్ అవైలబుల్ స్కీంను తీసుకు రాగా కేవలం బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు మాత్రమే ముందుకు వచ్చాయని, రాష్ట్రంలోని ఏ కార్పొరేట్ పాఠశాల ముందుకు రాలేదని తెలిపారు. రెండేళ్ల నుంచి రూ.200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా ఇప్పటికీ ఆ నిధుల జాడే లేదనీ, ప్రతి పాఠశాలలో చదువుతున్నది హరిజన, గిరిజన పిల్లలే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం తగదని ప్రభుత్వం పై వారు మండిపడ్డారు. పేద విద్యార్థులకు లబ్ది చేకూర్చే ఇలాంటి పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమనిఅన్నారు.. ఇది విద్యావ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదనీ, ఇప్పటికైనా రూ.200కోట్ల నిధులను విడుదల చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వా న్నీ డిమాండ్ చేశారు. గత









ప్రభుత్వం హయాంలో మరియు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండేళ్లుగా బెస్ట్ అవైలబుల్ ఫీజులను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాక గత రెండు సంవత్సరాల బాకీలు విడుదల కాలేదని ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు విద్యను బోధించమని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు చెప్పడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్న పరిస్థితి నేడు రాష్ట్ర జిల్లాలో కనపడుతుందన్నారు . ఈ విషయంపై అనేకసార్లు విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులకు దృష్టి తీసుకెళ్లిన కూడా స్పందించడం లేదని అధికారులపై మండిపడ్డారు. కావున తక్షణమే తెలంగాణ ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ 200 కోట్లను దక్షిణ విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ విద్య అందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్పందించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో పి డి ఎస్ యు మరియు తల్లిదండ్రులతో ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు ప్రసాద్, స్టాలిన్ ,అశోక్ , గోపి బెస్ట్ అవైలబులు విద్యార్థి తల్లిదండ్రులు బాలు ,సతీష్ ,నాని ,సునీల్ ,నవీన్ ,ప్రవీణ్, నాగరాజు ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా మెడికల్ అసోసియేషన్ కోఆర్డినేషన్ చైర్మన్ అమెరికా పర్యటన



**ఇల్లెందు టౌన్ జూన్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా కో ఆర్డినేషన్ చైర్మన్, అశ్వరావుపేట మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కొనిజర్ల ఉమామహేశ్వరరావు, భాస్కర లక్ష్మి దంపతులు జులై 1 నుండి నవంబర్ 4వ తారీఖు వరకు విదేశీ పర్యటన సందర్భంగా అమెరికాలోని అట్లాంట ప్రాంతంలో ఉన్న వారి చిన్న కుమారుడు జితేంద్ర ఆహ్వానం మేరకు అట్లాంట వెళ్తున్నారు. నాలుగు నెలల పాటు అక్కడే ఉండి పలు ప్రాంతాలను సందర్శించనున్నారు. నవంబర్ 5న తిరిగి అశ్వరావుపేటకు రానున్నారు. అప్పటివరకు ఇక్కడ లావాదేవీలను ఆయన పెద్ద కుమారుడు రవీందర్ చూడనున్నారని తెలిపారు. జిల్లాలోని కెమిస్ట్, ప్రధానంగా అశ్వరావుపేట కెమిస్టుల ఆదరాభిమానాలు తనకి పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఉమామహేశ్వరరావు దంపతుల పర్యటన పట్ల జిల్లా బాధ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లా కోఆర్డినేషన్ సెక్రటరీ, జిల్లా యూనియన్ లో వివిధ హోదాలో ఉన్నవారు ఉమా దంపతుల పర్యటన సంతోషంగా జరగాలని, ఉమామహేశ్వర కు ఆల్ ది బెస్ట్ హ్యాపీ జర్నీ అని తెలియజేశారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- మాజీ ఎమ్మెల్యే మెచ్చా
- ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు



**ములకలపల్లి జూన్ 30 నవభూమి:** సీతారామా ప్రాజెక్టు సాగు నీళ్ళను కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించాలనే డిమాండ్ తో కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో తలపెట్టిన ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు. ఈ కార్యక్రమానికి వెళ్తున్న అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు



ను అరెస్ట్ చేసి ములకలపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ డెభై శాతం పనులు బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పూర్తి చేశాం అని మిగిలిన పనులు కూడా పూర్తి చేయడం చేతకాలేదని, పూర్తి చేయడం చేతకాకపోతే రాజీనామా చేయాలని, ప్రజలను గాలికి వదిలేసి దోచుకునే పనిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాద్రి జిల్లాకు అన్యాయం జరుగిందని రైతుల తరుపున మాట్లాడితే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని, బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటే కాంగ్రెస్ పరిపాలనలో పొలాలు ఎండిపోతున్నాయి. అరెస్టులకు భయపడే పార్టీ కాదని, ప్రజల తరుపున నిలబడి కొట్లాడి భద్రాద్రి జిల్లాకు నీళ్లు అందించే వరకు పోరాడుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఉపాధ్యాయులే తనిఖీ అధికారులు

**వాంకిడి, జూన్ 30 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా పాఠశాలల పర్యవేక్షణకు ఉపాధ్యాయులను తనిఖీ అధికారులుగా నియమించనుంది. ప్రస్తుతం ప్రతీ మండలంలో పాఠశాలల పర్యవేక్షణ కోసం కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎంఈవోలు అధికారులుగా ఉన్నారు. తాజాగా ఉపాధ్యాయులను కూడా తనిఖీ అధికారులుగా నియమించనున్నారు. కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీలో వారిని ఎంపిక చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అందుకోసం పదేళ్ల అనుభవం ఉన్న వారిని ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 4న నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. – పరిశీలన ఇలా... జిల్లాలో 526 ప్రాథమిక పాఠశాలలు, 99 ప్రాథమికోన్నత పాఠశాలలు, 60 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. తనిఖీ అధికారులుగా నియమితులైన ఉపాధ్యాయులు జిల్లా పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేస్తారు. మౌలిక వసతులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, క్రీడలు, డిజిటల్ విద్యాబోధన, విద్యార్థుల ఆరోగ్యం, మరుగుదొడ్లు, తాగునీరు, ప్రహరీలు, విద్యుత్ సౌకర్యం, క్రీడాస్థలాలు ఉన్నాయా ? లేవా? అని పరిశీలించాలి. పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ అందుతున్నాయా? అని తెలుసుకోవాలి. మధ్యాహ్న భోజన పథకం అమలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వంటివి పరిశీలించాలి. డీఈవోలకు ప్రతీ నెల 5వ తేదీలోపు నివేదికలు అందించాలి. వాటిని ప్రతీ నెల కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షిస్తారు. ఎంపికైన ఉపాధ్యాయులు ఏడాది పాటు పనిచేస్తారు.

## ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్









**ఇల్లెందు జూన్ 30 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఇల్లందు గవర్నమెంట్ హాస్పిటల్ ని సందర్శించడం జరిగింది. ఇల్లందు గవర్నమెంట్ హాస్పిటల్ కి సంబంధించి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. 1. హాస్పిటల్ ఆవరణలో ఉన్న బర్త్ వెయిటింగ్ రూమ్స్ స్పెషల్ రూమ్స్ గా రీ మోడల్ చేయడానికి ప్రతి పాదాలను పంపమన్నారు. 2. హాస్పటల్లో ఉన్న లోతట్టు ప్రాంతాలలో వీలైనన్ని ఇంకుడు గుంతలు మున్సిపాలిటీ సహాయంతో ఏర్పాటు చేయమన్నారు. 3. లోతట్టు ప్రాంతాలు సింగరేణి సహాయంతో మట్టితో లెవెల్ చేయించమన్నారు.

4. హాస్పటల్లో ఉన్న డెంటల్ సర్వీసెస్ ని పేషెంట్స్ కు అత్యంత ఖర్చుతో కూడుకున్న రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ఇల్లందులో ఏర్పాటు చేయటానికి ఎస్టిమేషన్ పంపమన్నారు. 5. హాస్పటల్లో ఉన్న శానిటేషన్ లైనింగ్ టాప్స్ రిపేర్ కొరకు ఎస్టిమేషన్ పంపమన్నారు. 6. ఇన్ పేషంట్స్ అటెండర్స్ కొరకు ఒక వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపమన్నారు. 7. హాస్పటల్లో పురుషులకు మరియు స్త్రీలకు సంబంధించి ఓపి టికెట్ కౌంటర్లు మరియు ఫార్మసీ దగ్గర కూడా మేల్ అండ్ ఫిమేల్ కౌంటర్స్ వేర్వేరుగా ఏర్పాటు చేయడానికి ప్రతి పాదాలను పంపమన్నారు. 8. హాస్పటల్లో ఉన్న చిన్న పిల్లల వార్డు మరియు జనరల్ వార్డ్ ను సందర్శించి పేషంట్స్ బాగోగులు తెలుసుకున్నారు. 9. చివరిగా హాస్పిటల్ శానిటేషన్ మరియు పేషంట్ సర్వీసెస్ను నిరంతరాయంగా అందిస్తున్న హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. 10. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు కూడా పాల్గొనడం జరిగింది. ఏరియా హాస్పిటల్ ఇల్లందు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ జి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# హైవే రోడ్డు ప్రక్కనే కళాశాలను, నిర్మించాలి

## ఎమ్మార్వో,ఎంపీడీఓలకు, అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా వినతి

**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 30-** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరు అయిన ఐటిఐ కళాశాలను 254 సర్వే నెంబరు ప్రభుత్వ భూముల్లో రోడ్డు ప్రక్కన నిర్మించాలి కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐటిఐ కళాశాల, గత సుదీర్ఘ పోరాటాల అనంతరం ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేయించిన రెవెన్యూ శాఖ మంత్రివర్యులు,పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి, అఖిల పక్షం తరుపున మరియు మండల ప్రజల తరుపున ధన్యవాదాలు, కానీ ఈ యొక్క ఐటిఐ కళాశాలను, హైవే రోడ్డు పక్కన కాకుండా, తమరికి తప్పుడు సమాచారం అందిస్తూ,ఊరికి దూరంగా కట్టాలనే, చెప్పుతున్న వారి మాటలను వినకుండా అట్టి ఆలోచనను విరమించుకొని, రోడ్డు ప్రక్కన కట్టడం వల్ల మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు, విద్యార్థుల కు,అందుబాటులో ఉండటానికి అవకాశం ఉంది. అట్లాగే ప్రభుత్వ భూమి ఉంది దీనిలో కట్టడం వలన మండల కేంద్రం కూడా అభివృద్ధి కావటానికి అవకాశం ఉన్నది ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్స్ అన్నీ కూ ఊరిలోపలకుండటం వలన మండల కేంద్రంలో అభివృద్ధి ఆగుపడటం లేదు. కావున ఇప్పటికైనా మంత్రిగారు, స్పందించి పెట్రోల్ బంకు పక్కన ఉన్న 254 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో కళాశాల నిర్మించి మండల ప్రజలను విద్యార్థులను ఆదుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు



అనంతరం మెమొరాండాన్ని ఎండిఓ ఎమ్మార్వోలకి అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను బిఎస్పి పాలేరు అసెంబ్లీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు,ఎన్నబోయిన రమేష్, కొమ్ము పూలే బి ఆర్.ఎస్ నాయకులు గంట కృష్ణ గుగ్గిల అశోక్, ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి బాబు,చింతి రాల రాంబాబు,వంగూరి మధు, %జూ×% మండల నాయకులు చీమ రామకృష్ణ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు కొమ్ము నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

## కొత్త కరెంటు ట్రాన్స్‌ఫార్మర్‌ని ఏర్పాటు చేసి

# కేశవపురం రైతులను ఆదుకోవాలి

■ ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 30-** తిరుమలాయపాలెం మండలం కేశవపురం గ్రామానికి చెందిన రైతులను కరెంటు లేక ఇబ్బంది పెడుతున్న కరెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈరోజు తిరుమలాయపాలెం మండలం ప్రజావాణిలో జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్. విల్సన్. ఎంపీడీవో సిలార్ సాహెబ్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ప్రజావాణి కార్యక్రమంలో గంటపాటు ధర్నా చేయడం జరిగినది. గత సంవత్సర కాలంలో సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి అడ్డుగా ఉన్నదని అక్కడ ఉన్నటువంటి డిబి ని తొలగించి కొత్తది వేరే చోట ఏర్పాటు చేస్తామని కొంతకాలం తర్వాత ఉన్న డి.బి.ని తీసుకెళ్లి రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఐక్యంగా కలిసి ఎంపీటీవోను కలవడం జరిగినది.

తక్షణమే అధికారులు స్పందించి కరెంట్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించకపోతే రాబోవు రోజుల్లో ప్రజా పోరాటం నిర్వహిస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంద) అనుబంధ అఖిలభారత ఐక్య రైతు సంఘం





రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు.

వర్షాకాలంలో నార్లు పోసుకోవటానికి కరెంటు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే కరెంటు ఏఈ. ఏడి స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయాలని నాగేశ్వరరావు అన్నారు.

కేశపురం రైతుల పట్ల కరెంట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని తక్షణమే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. పాలేరు డివిజన్ నాయకుడు కొత్తపల్లి వెంకట్ రెడ్డి. పేర్ల బిక్షం. మండల వెంకటేశ్వర్లు. సోమన బోయిన లింగయ్య. దొడ్డ వెంకన్న. కన్నెబోయిన రమేష్. దొడ్డ వీరభద్రం. ఏటుకూరి వెంకటేశ్వర్లు. దొడ్డకోటయ్య. కొత్తపల్లి శివప్రసాద్(శివయ్య). ఎస్.కె జమాయిల్. పేర్ల మల్లేష్ తదితరులు.

# ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు సన్మానం

**ఖమ్మం క్రైం, నవభూమి జూన్ 30:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హెూంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో సీపీ పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో సిసిఆర్బి ఎస్ఐలు ఎండి. అబ్దుల్ గని, ఎండి. అబ్దుల్ రషీద్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆర్.వెంకటరత్నం, వన్ టౌన్ ఎస్ఐ వీపీ. పద్మ కుమార్, హెడ్ కానిస్టేబుల్



ఆర్. శ్రీశైలం, బోనకల్లు హెడ్ కానిస్టేబుల్ ఎన్. రఘునాథయ్యా, హెూంగార్డులు బి.పూర్ణచంద్రరావు, జి.సత్యవతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ , నర్సయ్య, ఆర్ఐ కామరాజు, సురేష్, నాగులుమీరా, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హెూంగార్డు అసోసియేషన్ అధ్యక్షుడు బంక శ్రీనివాస్ పాల్గొన్నారు